

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


- వ్యవస్థల వినాశకారి.. సీఎం జగన్
- దోపిడీ.. అహంకారం.. విధ్వంసం.. అతని నైజం
- పిచ్చోడి చేతిలో రాయి ప్రమాదకరం
- పవన్ కాలిగోటికి చాలని వ్యక్తి, విమర్శలా?
- జగన్ కుటుంబం గురించి మేం మాట్లాడామా?
- చిరంజీవిని ఇంటికి పిలిచి అవమానిస్తారా?
- జగనాసురుడిని ఎన్నికలలో తరిమికొట్టాలి
- బొటనవేలు కోసుకుని ఢిల్లీలో గళం విప్పిన లక్ష్మి
- ప్రజా సంక్షేమానికి నేను జవాబుదారుని
- ప్రాజెక్టులు పూర్తిచేసి రైతును ఆదుకుంటాం
- కూటమి విజయం లాంఛనమే
- జగ్గంపేట భారీసభలో చంద్రబాబు ఉద్ఘాటన

2


# అతనొక సైకో!



## మే 13 తుపాన్‌లో.. జగన్ కొట్టుకుపోతాడు!

3లో

### నేడు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో చంద్రబాబు ప్రజాగళం సభలు

*- 24న నెల్లిమర్ల, విజయనగరం.. 25న రాజంపేట, రైల్వేకోడూరులో పవన్‌తో కలిసి ఉమ్మడి సభలు*

అమరావతి(చైతన్యరథం): విజయనగరం జిల్లా గజపతినగరం, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, ఆముదాల వలస నియోజక వర్గాల్లో మంగళవారం జరిగే ప్రజాగళం సభల్లో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొంటారు. అదే విధంగా బుధవారం (24వ తేదీ) నెల్లిమర్ల, విజ యనగరంలో, 25న అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉమ్మడిగా సభల్లో పాల్గొంటారు. సోమవారం రాత్రి విజయనగరం జిల్లా ఎస్ కోటలో బసచేసిన చంద్రబాబు మంగళవారం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి గజపతినగరం నియోజకవర్గం బొండ పల్లి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంటవరకు విజయనగరం రోడ్డు పక్కన స్థలంలో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో బయలు దేరి శ్రీకాకుళం జిల్లా పాతపట్నం చేరు కుంటారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4.30 వరకు పాతపట్నం బస్టాండ్ సెంటర్‌లో జరిగే సభలో పాల్గొని హెలికాప్టర్‌లో ఆముదాలవలస నియోజకవర్గం తిమ్మాపురం గ్రామం చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు ఆముదాలవలస, కృష్ణాపురం జంక్షన్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొని శ్రీకాకుళం చేరుకుని అక్కడి టీడీపీ కార్యాలయంలో రాత్రికి బస చేస్తారు.

## దేశంలో ఎవరికీ లేని.. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏపీకి వరం

- పెట్టుబడులపై ఇప్పటికే సీఐఐ ప్రతినిధులతో చర్చలు
- ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారకుండా చట్టం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

6



## దేశ రాజధానిలో కలకలం

- జగన్ ప్రభుత్వ అరాచకాలను నిరసిస్తూ చేతివేలు నరుక్కున్న మహిళ
- తీవ్రంగా స్పందించిన చంద్రబాబు, అచ్చెన్న, లోకేష్

4

### రేషన్ బియ్యంలో జగన్ దోపిడీ రూ.50 వేల కోట్లపైనే!

- మండిపడ్డ ఎన్డీఏ నేతలు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, లంకా దినకర్, శివశంకర్

10

### దళిత, గిరిజనులను ఆదుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు

*- గిరిజన సమాఖ్య సమ్మేళనంలో టీడీపీ సీనియర్ నేత వర్ల ఉద్ఘాటన*

12

### టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు... ఉప్పొంగిన జనవాహిని!

8

### ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కుతున్న వైసీపీ నేతలు: అశోక్‌బాబు

12

### ఎన్ఆర్ఐలను టెర్రరిస్టులుగా చిత్రీకరిస్తున్న వైసీపీ

*- ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరాం ఆగ్రహం*

13

### డీజీపీ, కుప్పం ఆర్వో, ప్రవీణ్ ప్రకాష్‌లపై సీఈఓకు వర్ల ఫిర్యాదు

5

### జగన్ రెడ్డి హామీలు- ముఖ్యమంత్రి మోసాలు విజయనగరం జిల్లాను విస్మరించాడు

14

### జగన్ అరాచకాలు, దోపిడీకి వాళ్లే దన్ను!

- డిప్యుటేషన్‌పై వచ్చి రాష్ట్రంలో పాతుకుపోయిన అధికారులను బదిలీ చేయాలి: విజయకుమార్

13

చైతన్యరథం

# అతనొక సైకో!



- వ్యవస్థల వినాశకారి.. సీఎం జగన్
- దోపిడీ.. అహంకారం.. విధ్వంసం.. అతని నైజం
- పిచ్చొడి చేతిలో రాయి ప్రమాదకరం
- పవన్ కాలిగోటికి చాలని వ్యక్తి, విమర్శలా?
- జగన్ కుటుంబం గురించి మేంమాట్లాడామా?
- చిరంజీవిని ఇంటికిపిలిచి అవమానిస్తారా?
- జగనాసురుడిని ఎన్నికలలో తరిమికొట్టాలి
- బొటనవేలు కోసుకుని ఢిల్లీలో గళం విప్పింది లక్ష్మి
- ప్రజా సంక్షేమానికి నేను జవాబుదారుని
- ప్రాజెక్టులు పూర్తిచేసి రైతును ఆదుకుంటాం
- కూటమి విజయం లాంఛనమే
- జగ్గంపేట భారీసభలో చంద్రబాబు ఉద్ఘాటన

జగ్గంపేట (చైతన్యరథం): వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామికం.. ఇలా అన్ని వ్యవస్థలను అపమర్థ పాలనతో సర్వనాశనం చేశాడు జగన్. అత నొక వ్యవస్థల వినాశకారి. అతనికి అధికారమివ్వ డమంటే.. సైకో చేతికి రాయి ఇవ్వడంలాంటిదే. అదెంత ప్రమాదకరమో ప్రజలు అర్థం చేసుకోవాలి' అంటూ పాలక పక్షంపై తెలుగుదేశం అధినేత చంద్ర బాబు విరుచుకుపడ్డారు. అరాచకవాదిని అడ్డుకోకపోతే రాష్ట్రం మరింత అస్తవ్యస్థమయ్యే ప్రమాదముందని చంద్రబాబు హితవు పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జగ్గంపేటలో నిర్వహించిన 41వ ప్రజాగళం సభలో వైసీపీ అధినేత జగన్ వైఖరిపై చంద్రబాబు నిప్పులు చెరిగారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై వైసీపీ జగన్ వ్యక్తిగత దూషణలకూ తెగబడుతున్న తరుణంలో.. జగన్ వైఖరికి చంద్రబాబు ఘాటైన సమాధానాలిచ్చారు. అహంకారం తప్ప ఏనాడూ సేవాభావాన్ని ప్రదర్శించని జగన్, సేవానిరతితో సమాజంలో గౌరవభావాన్ని సంపాదించుకున్న చిరంజీవిని ఇంటికి పిలిచి అవమానించాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మళ్లీ చిరంజీవిపై వైసీపీ సకలశాఖల అనధికార మంత్రి సజ్జల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తప్పుబట్టారు. నీలిపత్రిక సాక్షి కార్యాలయంలో గుమస్తాగా పనిచేసిన బ్రోకర్ సజ్జలకు పద్మవిభూషణ్ చిరంజీవిని విమర్శించే నైతిక హక్కులేదని దుయ్యబట్టారు. కూటమి భాగస్వామి, జనసేన అధినేత పవన్‌పై జగన్ సహా వైసీపీ మూకలు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, ఓటమిని జీర్ణించుకోలేని పరిస్థితుల్లో వ్యక్తిగత విమర్శలకు దిగజారుతున్నారంటూ చంద్రబాబు దుమ్మెత్తిపోశారు. అసెంబ్లీలో సైతం కుటుంబాల్లోని మహిళల గురించి వ్యాఖ్యలు చేసే దౌర్భాగ్య రాజకీయం వైసీపీదంటూ ధ్వజమెత్తారు. మేమెప్పుడైనా మీ కుటుంబాల గురించి మాట్లాడామా? అని జగన్‌ను నిలదీస్తూ, పవన్ కాలిగోటికి జగన్ సరిపోడంటూ చంద్రబాబు ఎత్తిపొడిచారు. దుర్మార్గపు పాలన సాగించి ప్రజలను యాతన పెట్టిన జగన్ -జనం వేవ్‌లో కొట్టుకుపోవడం ఖాయమని చంద్రబాబు జోస్యం చెప్పారు.



### సైకోలకు ఎలాంటి భయం ఉండదు..

ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన సవాలక్ష తప్పులను ఎత్తిచూపిస్తూ.. సభకు అశేషంగా హాజరైన ప్రజలచేతే సమాధానం రాబడుతూ, జనంచేత ఛీ కొట్టించారు. '40యేళ్ల నా రాజకీయ అనుభవం, సంపాదించుకున్న గౌరవాన్ని చూసి నేనంటే మన్ననగా భయపడేవాళ్లను చూశాను. కాని, జగన్ సైకో. అతనికి భయం తెలీదు. అతని సైకో చేష్టలకు నేనూ బాధితుడినే' అని చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రంలోని వ్యవస్థలు కునారిల్లిపోయాయని, జీవనాడి పోలవరం, రాజధాని అమరావతిని సర్వనాశనం చేశాదన్నారు. న్యాయమూర్తుల ప్రతిష్టపై జులుం ప్రదర్శించే వాళ్లను సీబీఐ కేసుల్లో ఉన్నవాళ్లను పక్కనపెట్టుకుని ఊరేగుతున్న జగన్ వైఖరిపై ప్రజలు పునరాలోచన చేయాలని చంద్రబాబు హితవు పలికారు.

### మద్యం షాపుల్లో ఆన్‌లైన్ పేమెంట్ ఎందుకు లేదు?

రాష్ట్రాన్ని సమూలంగా దోచుకున్న జగన్ -పెరుగు, మీగడ తినేసి సంక్షేమం పేరిట నీళ్లమజ్జిగ పంచాడని దుయ్యబట్టారు. మద్య నిషేధం తరువాతగానీ ఓటడగనన్న జగన్-అధిక ధరలకు నాసిరకం మద్యాన్ని పరవళ్లుతొక్కించి జనం డబ్బు, ఆరోగ్యాన్ని జలగలా పీల్చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపక్క టీ షాపుల్లో సైతం ఆన్‌లైన్ పేమెంట్లు సాగుతున్న రోజుల్లో -లక్షల కోట్లలో సాగే మద్యం వ్యాపారానికి ఆన్‌లైన్ పేమెంట్లు ఎందుకు పెట్టలేదో ప్రజలు ఆలోచించాలన్నారు.

### అబద్ధాల బందిపోటును తరిమికొట్టాలి

రాష్ట్రానికి ప్రత్యేకహోదా వచ్చిందా? సీపీఎస్ రద్దు చేశాడా? కరెంట్ చార్జీలు తగ్గించాడా? జాబ్ క్యాలెండర్ పెట్టాడా? డీఎస్సీ ఇచ్చాడా? జగన్ పాలనా వైఫల్యాలపై లెక్కలేనన్ని ప్రశ్నలున్నాయి. ఎన్నికల సభల్లో ఏఒక్క దానికైనా సమాధానం చెప్పాడా? చెప్పగలడా? అని చంద్రబాబు నిలదీశారు. బందిపోటు దొంగ ఇంటిమీదికొస్తే ప్రతిఘటిస్తాం. ఊళ్లోకొస్తే తరిమికొడతాం. రాష్ట్రాన్ని సమూలంగా దోచుకున్న బందిపోటు జగన్‌ను తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి గెలుపు లాంఛనమేనని,ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇచ్చిన మాట ప్రకారం డిఎస్సీపై తొలి సంతకం చేస్తానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా వస్తున్నామనిచెబుతూ.. 'సూపర్' పథకాలతో ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పులు తీసుకొస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల ప్రాముఖ్యత, ప్రాధాన్యతను చంద్రబాబు వివరించారు.

### సాగు నీటికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

టీడీపీ, జనసేనలకు సంపద సృష్టించడం తెలుసు. సంపద కొల్లగొట్టే పార్టీ వైసీపీ అని చంద్రబాబు చురకలంటిస్తూ.. కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యనిచ్చి రైతులను ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. యువగళంతో రూ.3వేల నిరుద్యోగ భృతి, 5 ఏళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలిస్తామని యుతవకు హామీ ఇచ్చారు. సచివాలయ ఉద్యోగులతో ప్రతినెలా ఇంటిదగ్గరే పింఛన్లు అందిస్తామని, ప్రతి పేదవాడి ఇంటికల నెరవేరుస్తామని బాబు హామీ ఇచ్చారు. పారిశ్రామిక వేత్తగా అనుభవశాలి నెహ్రూను గెలిపించుకుంటే సత్వర నియోజక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే దక్షతతో టీటైం వ్యాపారం నిర్వహించి 20వేల మందికి ఉపాధి అవకాశం కల్పించిన ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. పుష్కర, పురుషోత్తమపట్నం ప్రాజెక్టుల ను వృద్ధి చేసుకుని, అన్ని ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు పూర్తి చుసుకుందా మన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తామని చెబుతూనే.. జాబు రావాలంటే కూటమి రావాలన్న నినాదాన్ని చంద్రబాబు ఇచ్చారు.

### బొటనవేలు కోసుకుని ఢిల్లీలో గళం విప్పిన లక్ష్మి

రాష్ట్రంలో వేళ్లూనుకున్న అరాచకాన్ని రాష్ట్రపతి, ప్రధాని, ప్రధాన న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లేందుకు గుంటూరుకు చెందిన కోవూరు లక్ష్మి వేలు కోసుకుందన్న సమాచారాన్ని చంద్రబాబు ప్రస్తావించారు.

ఒక మహిళ తన నిరసన తెలియచేదానికి అంతటి సాహసానికి పూనుకుందంటే.. వైసీపీ రాక్షసులతో ఎంత ఇబ్బంది పడివుంటారోనని చంద్రబాబు అన్నారు. ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి గాయపర్చుకునే సాహసాలు చేయొద్దని, మే 13న అదే వేలితో 'జగనాసుర వధ'కు బటన్ నొక్కాలని, కూటమిని తిరుగులేని మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజాగళం సభకు జనం పోటెత్తడంతో -చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఉత్సాహంగా, ఉద్వేగంగా సాగింది.





# మే 13 తుపాన్‌లో..
# జగన్ కొట్టుకుపోతాడు!





శృంగవరపుకోట (చైతన్యరథం): 'ప్రజాగళం సభల కోసం ఊళ్లకు ఊళ్లు కదులుతున్నాయి. సభలు జన సంద్రాలవుతున్నాయి. కూటమికి ప్రజాదరణ సంకేతాలు చూస్తుంటే, మే 13 పోలింగ్ తుపాన్‌లో జగన్ బంగాళాఖాతంలోకి కొట్టుకుపోవడం ఖాయం' అని తెదేపా అధినేత చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు. ఎన్నికల సమరానికి శృంగవరపుకోటపై అంటోందని, జగన్‌కు 'ఒక్కఛాన్స్' ఇచ్చి.. ఐదేళ్లు యాతన పడిన జనం ఇప్పుడు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. శృంగవరపుకోటలో సోమవారం రాత్రి పెద్దఎత్తున సాగిన ప్రజాగళం సభలో చంద్రబాబు అమితోత్సాహంతో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో పేద పిల్లల ఉన్నత చదువుల కోసం ఏర్పాటైన గీతం వర్శిటీని, జగన్ వ్యక్తిగత దుగ్ధతో ధ్వంసం చేయాలని చూస్తే న్యాయపరంగా భరత్ అడ్డుకున్నాడని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయానికి అతీతంగా సైకో నియంతృత్వ పోకడ సాగుతోందని ధ్వజమెత్తారు. తెదేపా హయాంలో విశాఖకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, హుద్‌హుద్ తుపానులాంటి ప్రకృతి వైపరీత్యాలకు ఎదురు నిలబడి.. విశాఖను అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు ఒక వ్యక్తి స్వార్థానికి రాష్ట్రమే ధ్వంసమైందని, పరిస్థితిని చక్కదిద్ది రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కూటమిని గెలిపించడం ఒక్కటే మార్గమని చంద్రబాబు వివరించారు. విశాఖలో ప్రపంచస్థాయి సదస్సులు నిర్వహించి పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చి ఐటీ రాజధాని, ఆర్థిక రాజధానిగా, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని తాను సంకల్పిస్తే.. జగన్ తన అసమర్థ పాలనతో గంజాయి, క్రైమ్ క్యాపిటల్‌గా తయారుచేసే పరిస్థితికి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వైసీపీ రాక్షసమూకలు ఉత్తరాంధ్రలో 40వేల కోట్ల విలువైన ఆస్తులు కొట్టేశారని, భూములు కొల్లగొట్టి వైసీపీ మాఫియా అలజడి సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటు పట్టాల సాకుతో దారుణ దోపిడీకి పాల్పడిన వైసీపీ, కేంద్రం నిధులతో అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లుకట్టి మోసం చేయడమే కాకుండా, ఘనకార్యం సాధించి నట్టు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజలకు సెంటు భూమి చాలంటున్న జగన్, రుషి కొండలో 500 కోట్లతో విలాసవంతమైన భవనం నిర్మించుకునే అధికా రం ఎవరిచ్చారన్నారు. జగన్‌రెడ్డికి హైదరాబాద్, బెంగళూరు, ఇడుపులపాయ, పులివెందుల, చెన్నైలో విలాసవంతమైన ప్యాలెస్‌లు ఉన్నాయని, అవన్నీ చాలవన్నట్టు పర్యావరణాన్ని పూర్తిగా దెబ్బతీసి రుషికొండ ప్యాలెస్ నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని సౌకర్యాలు, హంగులతో టిడ్కో ఇళ్లు నిర్మిస్తే.. వాటిని పేదలకు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చిన జగన్ సర్కారు, మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల ప్రయివేట్ ఆస్తులను సైతం దోపిడీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుందన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా వస్తున్న జగన్ -ప్రజల బిడ్డకాదని, రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ అని ఎత్తిపొడిచారు.

- పోటెత్తిన ప్రజాగళంతో వైసీపీలో వణుకు
- విశాఖను నాశనం చేసిన పాపం వైసీపీదే
- ఉత్తరాంధ్రలో 40వేల కోట్లు దోచేశారు
- సింపతీ డ్రామాలు జగన్‌కు అలవాటే..
- గులకరాయి డ్రామాతో అభాసుపాలు
- రాష్ట్రం కోసమే మూడుపార్టీల పొత్తు
- కూటమిని గెలిపిస్తే బంగారు భవిష్యత్తు
- ఎస్.కోటను తిరిగి విశాఖలో కలుపుతా
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కంకణబద్ధుడనవుతా
- ఎస్.కోటకు వరాలిచ్చిన చంద్రబాబు
- జనసంద్రమైన ప్రజాగళం ఎన్నికల సభ

## గులకరాయి డ్రామా నీచ సంస్కృతి

ఎన్నికల సమయంలో డ్రామాలు కట్టడం జగన్‌కు పరిపాటిగా మారిందని ఎద్దేవా చేస్తూ -తాజాగా ఆడిన గులకరాయి డ్రామా అభాసుపాలైందని ఎద్దేవా చేశారు. సింపతీ ఓట్ల కోసం డ్రామాలు కట్టడం జగన్‌కు అలవాటేనంటూ.. బాబాయ్‌పై గొడ్డలి, కోడికత్తి డ్రామాలను తనపైకి నెట్టాలని చూసి దెబ్బతిన్నాడని దుయ్యబట్టారు. నాపైన, పవన్‌పైన ఎన్నికల సభల్లో రాళ్లు, కర్రలతో దాడులు జరిగితే ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కని వాదించిన వైసీపీ.. గులక రాయి దాడిని మాత్రం హత్యాయత్నంగాప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని,నీచ సంస్కృతిని ప్రజలు సాగనివ్వరని హెచ్చరించారు. అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేసిన జగన్, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని వివరిస్తూ, జగన్ డ్రామాలను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## బాదుడే బాదుడు

వైసీపీ ఏలుబడిలో నిత్యావసరాల ధరలు, పెట్రోలు విద్యుత్ ఛార్జీలు, పన్నుల భారాలు వేసి ప్రజల నడ్డి విరిచారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా హయాంలో ప్రజలపై భారం వేయకూడదన్న మాటకు కట్టుబడి ఉన్నామని, జగన్ మాత్రం ప్రజలను బాదుడే బాదుడని ఎద్దేవా చేశారు. తండ్రి వైఎస్సార్ సీఎంగా ఉన్నపుడు లక్ష కోట్లు దోచేసిన జగన్ ఈడీ, సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని, జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచీ ల్యాండ్, శాండ్, మైన్ రంగాలపైబడి లక్షల కోట్లు దోచేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం కుంభకోణాలు దారుణమన్నారు.

## రాష్ట్రం కోసమే పొత్తు

రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏర్పడింది. అందరూ కలిసి త్యాగాలు చేసి.. రాష్ట్ర భవిష్యత్తు కోసం పొత్తు కుదుర్చుకున్నాం. దుర్మార్గుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నదే మా సంకల్పం. ఉత్తరాంధ్ర యువత బంగారు భవిష్యత్తు కావాలనుకుంటే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, వాటివల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు చోటుచేసుకుంటాయని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, యువత, మహిళలు, రైతాంగానికి ఇతోధిక సాయం అందించే పథకాలను తేనున్నామని చంద్రబాబు వివరించారు. పేదరికం లేని రాష్ట్రాన్ని ఆవిష్కరించాలన్న తపనతో పని చేస్తున్నామని, కూటమి గెలుపు కోసం నిండు మనసుతో ప్రజలంతా కలసిరావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ధర్మాన్ని మనం కాపాడితే, మనలను ధర్మం కాపాడుతుందని చెబుతూ, కురుక్షేత్ర ఎన్నికల యుద్ధంలో కౌరవుల వధ జరుగుంది. ధర్మాన్ని కాపాడుతాం. నా సతీమణిని శాసనసభలో అవమానకరంగా మాట్లాడితే.. కౌరవ సభగా మారిన అసెంబ్లీని గౌరవ సభగా మార్చిన తర్వాతే క్షేత్రస్థాయిలో గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేశా. మీ పిల్లల కోసం, భవితరాల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్నా అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



### ఎస్.కోటను విశాఖలో చేరుస్తా

విశాఖ జిల్లాలో ఉండాల్సిన ఎస్.కోటను మంత్రి బొత్స రాజకీయ స్వార్థం కోసం ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా విజయనగరంలో కలిపారని చంద్రబాబు గుర్తు చేశారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ జిల్లాలో చేర్చి అభివృద్ధి చేపడతామని హామీ ఇచ్చారు. విశాఖతో సమానంగా ఎస్.కోటను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. స్థానిక వనరులను వినియోగించుకొని నీరు అందించి పరిశ్రమలు ఏర్పాటు చేసామని, విశాఖ నుంచి అరకుకు జాతీయ రహదారి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఎస్.కోటను టూరిజం హబ్‌గా మార్చి అందరికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని, జామీలో జూనియర్ కళాశాల, కొత్తవలసలో డిగ్రీ కళాశాల నిర్మిస్తామన్నారు. ఎస్.కోటలో పుణ్యగిరిక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని, భీమ్‌సింగ్ సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు.

### వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

వైసీపీలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు పారిపోయే పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్సీలు పదవులను సైతం వదులుకొని రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించి టీడీపీలో చేరుతున్నారు. ఎమ్మెల్సీ సతీమణి ఇందుకూరి సుధారాజ్ రాష్ట్ర భవిష్యత్‌ను ఆకాంక్షించి టీడీపీలో చేరారు. నాపైనే దాడి చేసి.. నా మీదే కేసులు మోపి నన్నే జైల్లుకు పంపే పరిస్థితికి వచ్చారంటే మీ జీవితాలు ఏమవుతాయనేది మీరు ఆలోచించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మూడు పార్టీల నాయకులు తీసుకోవాలన్నారు. ఎస్.కోటను వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అవినీతి కోటగా మార్చాడని, కన్నుపడ్డ భూములపై దొంగపత్రాలు సృష్టించి భూములు లాక్కుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి మత్తును తెచ్చి పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. రెల్లి రెవెన్యూ పరిధిలోని గంగా దేవాలయానికి చెందిన వంద ఎకరాలు ఎమ్మెల్యే బినామీల పేర్లతో కొట్టేశాడని వివరించారు. ఇలాంటి దుర్మార్గుడిని ఎన్నికలలో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కూటమిలోని మూడు పార్టీలు కలిసి ఎమ్మెల్యేగా కోళ్ల లలితకుమారి, ఎంపీగా శ్రీభరత్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. క్షేత్రస్థాయిలో త్యాగాలు చేసిన ఎవ్వరినీ మర్చిపోను, అందరికీ తగిన ప్రతిఫలం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అమెరికా నుంచి వచ్చిన గొంప కృష్ణ ప్రజానాయకుడిగా మారాడు. గొంప కృష్ణ, లలితకుమారి, బీజేపీ, జనసేన నాయకులందరూ కలిసి ఎస్.కోటను అభివృద్ధి చేసుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు.



చైతన్యరథం

# దేశ రాజధానిలో కలకలం

- జగన్ ప్రభుత్వ అరాచకాలపై చేతివేలు నరుక్కుని మహిళ నిరసన
- బాధితురాలు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మహిళ కోపూరు లక్ష్మి
- మాజీ హెూంమంత్రి సుచరిత అనుచరుల అక్రమాలపై ఏకరువు
- గంజాయి, ఫోర్జరీతో భూకబ్జాలు, ఎన్నో ఘోరాలని ఆందోళన

ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు సీజేఐకి వినతులు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కారు అరాచక పాలనకు నిరసనగా ఓ మహిళ ఏకంగా తన బొటనవేలును కోసేసుకుని నిరసన తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ లను కలుసుకునే ప్రయత్నం చేసింది. వారిని కలవడం వీలుకాకపోవడంతో జగన్ పాలనలో ఏపీలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో తన వేలును నరుక్కున్నట్లు తెలిపింది. ఈమేరకు సోషల్ మీడియాలో బాధితురాలు విడుదల చేసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**వీడియోలోని వివరాల ప్రకారం..**

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలానికి చెందిన కోపూరి లక్ష్మి.. ఆదర్శ మహిళా మండలి



అధ్యక్షురాలు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో జగన్ ప్రభుత్వం అరాచకాలకు అంతులేకుండా పోయిందని ఆమె చెప్పారు. మహిళలతో గంజాయి అమ్మించడం మొదలుకొని తప్పుడు పత్రాలతో ఆస్తులను, భూములను కాజేయడం వంటి దారుణాలు ఎన్నో జరుగుతున్నాయని వాపోయారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు, కత్తులు, రాడ్లతో బెదిరించడం నిత్యకృత్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళలపై ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నారని, వీటన్నింటినీ రాష్ట్రం, దేశం, ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాలని ఢిల్లీకి వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రపతి, ప్రధాని, సీజేఐని కలవాలని ప్రయత్నించినా సాధ్యంకాలేదని వివరించారు. దీంతో వారి ఆఫీసులలో వినతిపత్రాలు అందజేసి, తన వేలును కోసుకోవడం ద్వారా నిరసన తెలుపుతున్నానని చెప్పారు. తాను చేసిన పనికి అందరూ క్షమించాలంటూ కోపూరు లక్ష్మీ వీడియోలో కోరారు.

### అదే వేలుతో ఓటు బటన్ నొక్కి

## జగన్ సర్కార్‌పై వేటు వేయండి

- ఢిల్లీలో మహిళ వేలు నరుక్కున్న సంఘటనపై స్పందించిన చంద్రబాబు
- ఈ వార్త తననెంతో కలిచివేసిందని ఆవేదన
- ఇలాంటి చర్యలు సమస్యలకు పరిష్కారం చూపవని హితవు
- కూటమి ప్రభుత్వం వచ్చాక మాఫియాలను తరిమేద్దామని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): గుంటూరుకు చెందిన ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోపూరి లక్ష్మి దేశ రాజధాని ఢిల్లీలో చేతివేలిని కోసేసుకున్న సంఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనను దేశం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఒక మహిళ తన చేతి వేలు కోసేసుకున్న వార్త తనను ఎంతగానో కలచివేసిందన్నారు. తమ ప్రాంతంలోని అక్రమాలను గురించి ఆమె ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి ఉంటే నేడు ఇంత దారుణం జరిగి ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో ప్రజల నిస్సహాయస్థితికి ఇది నిదర్శనం. ప్రజలారా! మీ వేళ్ళు కోసుకోవడం కాదు... రేపటి ఎన్నికల్లో అదే వేలితో బటన్ నొక్కి మీ ఓటు అనే ఆయుధంతో జగన్ దుర్మార్గ పాలనపై వేటు వెయ్యండి. అంతేగాని నిర్వేదంతో, నిస్పృహతో ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని చంద్రబాబు కోరారు. ఇలాంటి చర్యలు సమస్యలకు పరిష్కారం చూపవు. రేపు కూటమి ప్రభుత్వం వచ్చాక...మాఫియా గాళ్లను రాష్ట్రం నుంచి తరిమేద్దాం. అక్రమాలను అణిచేద్దామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఢిల్లీలో గుంటూరు మహిళ వేలు నరుక్కోడానికి

## జగన్‌రెడ్డి అరాచక పాలనే కారణం

- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు భద్రత కరువైందని ధ్వజం
- రాష్ట్రప్రజల కష్టాలు తీరాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు



అమరావతి (చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలో గుంటూరు మహిళ వేలు నరుక్కోవడానికి జగన్‌రెడ్డి అరాచక పాలనే కారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి విధ్వంస పాలనతో దేశవ్యాప్తంగా ఏపీ పరువు గంగపాలవుతోందని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో విసుగు చెందిన కోపూరి లక్ష్మీ అనే మహిళ ఢిల్లీలోని ఇండియా గేట్ దగ్గర చేతి వేలు నరుక్కుంది.

ఈ బాధాకర ఘటనకు జగన్‌రెడ్డిదే బాధ్యత. రాజకీయ లబ్ధి కోసం సిద్ధం సభలకు కోట్ల రూపాయిల ప్రజాధనాన్ని మంచి నీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తూ పచ్చి అబద్ధాలు చెబుతున్న జగన్‌రెడ్డి.. మహిళ ఆక్రందలనపై ఏం సమాధానం చెప్తాడు? మాజీ హెూంమంత్రి సుచరిత అనుచరుల అక్రమాలు అన్నిఇన్నీ కావని బాధిత మహిళ ఆందోళన వ్యక్తం చేయడం మీ దుర్మార్గ పాలనకు నిదర్శనం కాదా? ఐదేళ్లుగా రాష్ట్రంలో గంజాయి మాఫియా చెలరేగి పోతోందని, ఫోర్జరీ సంతకాలతో భూ కబ్జాలు చేస్తూ వైసీపీ రౌడీ మూకలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నారని బాధిత మహిళ ఆవేదనతో చెప్పడం జగన్‌రెడ్డి పెత్తందారీ పాలనను తెలియజేస్తోంది.తాను పేదల పక్షమని గొప్పలు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో పేదల పాలిట నరహంతకుడు. జగన్‌రెడ్డి పాలన భరించలేక ఇవాళ ఆడబిడ్డలు రోడ్డెక్కి ప్రాణాలు సైతం లెక్క చేయడం లేదంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎంత భయా నకంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరాలన్నా, రాష్ట్రం బాగుపడాలన్నా జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి. టీడీపీ-బీజేపీ - జనసేన కూటమిని గెలిపించాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

### అసుర పాలన అంతానికి

## కలిసి పోరాడదాం

- మహిళలకు లోకేష్ పిలుపు
- ఢిల్లీలో మహిళ వేలు నరుక్కున్న ఘటనపై స్పందించిన యువనేత
- బాబాయ్‌నే హతమార్చినవారు మీరు వేలు నరుక్కుంటే స్పందిస్తారా.. ఇలాంటి చర్యలు వద్దని హితవు



అమరావతి (చైతన్యరథం): అసుర పాలన అంతానికి అందరం కలిసి పోరాడదామని మహిళలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. జగన్ అరాచక పాలనకు నిరసనగా కోపూరి లక్ష్మి అనే మహిళ ఢిల్లీలో వేలు నరుక్కున్న ఘటనపై లోకేష్ స్పందించారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై పోరాడుతున్న ఉద్యమకారిణి కోపూరి లక్ష్మి ఢిల్లీలోనూ జగన్ అరాచకాలను ఎలుగెత్తి చాటుతున్నారన్నారు. సొంత బాబాయ్‌ను చంపినవారు... మీరు వేలుకోసుకుంటే స్పందిస్తారా అని ఆమెనే ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయినా, నిరసన తెలిపేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, ఇలాంటి చర్యలు వద్దు అని లోకేష్ స్పష్టం చేశారు. అసుర పాలన అంతానికి అంతా కలిసి పోరాడుదామని పిలుపు ఇచ్చారు.

### ఓటమి భయంతో

## వైకాపా మూకల అరాచకాలు

**అధికార మదం కొద్దిరోజుల్లో దింపుతామని లోకేష్ హెచ్చరిక**

అమరావతి(చైతన్యరథం): ఓటమి భయంతో వైకాపా మూకలు అరాచకాలకు పాల్పడుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. టీడీపీ కార్యాలయ దగ్ధం, టీడీపీ ప్రచార రథంలోని కళాకారులపై దాడి ఘటనలపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపాను ఓటమి భయం వెంటాడుతోంది. దారుణ పరాజయం తరుముకొస్తుంటే, తట్టుకోలేని వైకాపా మూకలు టీడీపీ కార్యాలయాలపైనా, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడుతున్నారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టింది, పెదకూరపాడు మండలం తాళ్లూరులో తెలుగుదేశం పార్టీ ప్రచార రథం కళాకారులపై దాడి చేసింది వైకాపా మూకలే. వైకాపా అధికారమదం కొద్ది రోజుల్లో దింపుతామని లోకేష్ స్పష్టం చేశారు.

### కట్టుకథల గాయం

## కట్టు సైజు రోజురోజుకు మారుతోంది

*- జగన్‌పై లోకేష్ వ్యంగ్య బాణాలు*

అమరావతి(చైతన్యరథం): కట్టుకథల దాడి గాయం కట్టు సైజు రోజురోజుకు మారుతోందని జగన్ రెడ్డిపై టీడీపీ యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గులకరాయి ఘటనను ప్రస్తావిస్తూ.. ఆ రాయి, కోడికత్తి చరిత్రని తిరగ రాసింది.. చీకట్లో లక్ష్యం తప్పకుండా ప్యాలస్ రాయి రెండు పిట్టల్ని కొట్టేసిందని ఎక్స్‌లో లోకేష్ చురకలు వేశారు. లేని గాయానికి వేసిన కట్టు సైజు రోజు రోజుకీ పెరుగుతోంది. 'కట్టు'కథ ..కంటి.. న్యూస్.... ఈ కట్టు కథలు మే 13న కంచికి చేరతాయన్నారు. జగన్ గాయానికి వేసిన పట్టీ(కట్టు)




సైజు ఏ విధంగా పెరుగుతోందో చూపిస్తూ ఫోటో కూడా షేర్ చేశారు.







శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామి వారిని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి సోమవారం దర్శించుకున్నారు. చంద్రబాబు దంపతులకు వేదపండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అంతకముందు సాక్షి గణపతిని, వీరభద్రస్వామిని దర్శించుకుని చంద్రబాబు దంపతులు పూజలు నిర్వహించారు.



# కట్టడం చేతకానప్పుడు కూల్చే అధికారం ఎక్కడిది?

- ప్రొద్దుటూరులో టిడ్కో ఇళ్ల నిర్మాణాల కూల్చివేతపై మండిపడ్డ చంద్రబాబు
- మే 13న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చేస్తారని స్పష్టీకరణ



అమరావతి(చైతన్యరథం): కడప జిల్లా, ప్రొద్దుటూరులో టిడ్కో ఇళ్ల నిర్మాణాల కూల్చివేతను టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్లను నిర్మించి ఇవ్వడం చేతకాని ఈ ప్రభుత్వానికి కూల్చే అధికారం ఎక్కడిదని మండిపడ్డారు. మా హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను 5 ఏళ్లు అయినా వసతులు కల్పించి లబ్ధిదారులకు వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని తప్పుబట్టారు. అధికారం నుంచి దిగిపోయే రోజులు దగ్గర పడినా...మీ కూల్చివేత సంస్కృతిని మార్చుకోరా అని ధ్వజమెత్తారు. ఇళ్లను, వ్యవస్థలను, రాష్ట్ర ప్రతిష్టను కూల్చిన మీ ప్రభుత్వాన్ని మే 13వ తేదీన ప్రజలు కూల్చబోతున్నారని స్పష్టం చేశారు.

## టిడ్కో ఇళ్ల పునాదులు కూల్చివేత

ప్రొద్దుటూరు: వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులో టిడ్కో ఇళ్ల పునాదులను వైకాపా ప్రభుత్వం కూల్చివేసింది. సమాచారం తెలుసుకున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండా రెడ్డి కూల్చివేతను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక పురపాలక సంఘం కమిషనర్ రఘునాథరెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా... కూల్చివేత విషయం తనకు తెలియదని, టిడ్కో అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. అనంతరం కలెక్టర్ విజయరామరాజు దృష్టికి టీడీపీ నాయకులు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కూల్చివేతను చేపట్టినట్లు కలెక్టర్ వారికి వివరించారు. దీనిపై అసహనం వ్యక్తంచేసిన వరదరాజుల రెడ్డి...గతంలో టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకు టిడ్కో ఇళ్లను నిర్మించిందని, వాటిని కూల్చివేయడం దుర్మార్గమన్నారు. తాజా ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వాన్ని, ప్రొద్దుటూరులో స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# వైసీపీ నాయకులకు చట్టం వర్తించదా?



- రాష్ట్రంలో శాంతి, భద్రతలు లేవు
- ఎన్నికల నిర్వహణ చేతకాకపోతే డీజీపీ తప్పుకోవాలి
- పోలీసులను జగన్ రెడ్డికి తొత్తుల్లా పని చేయమనటం సరికాదు
- డీజీపీ, కుప్పం ఆర్వో, ప్రవీణ్ ప్రకాష్‌లపై సీఈఓకు వర్ల ఫిర్యాదు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో శాంతి, భద్రతలు సరిగా లేవని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడువర్ల రామయ్య అన్నారు. సీనియర్ న్యాయవాది, టీడీపీ లీగల్ సెల్ మెంబర్ పోసాని వెంకటేశ్వర్లుతో కలిసి వర్ల రామయ్య సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ.... కుప్పం రిటర్నింగ్ అధికారి.. అధికార పార్టీ అభ్యర్థుల పట్ల ఒకలా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల పట్ల మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో సోమవారం నాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్ వేసే ప్రక్రియలో ఆయన భార్య వాహనాన్ని నేరుగా లోపలికి ఎలా అనుమతిస్తారు? వైసీపీ నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి వాహనాలతో సరాసరి లోపలికి ఎలా వస్తారు? దీనిపై విచారణ జరిపి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి సరిగా లేదని, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేసి హింసించిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. పల్నాడు జిల్లాలో టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి లింగాల అనే గ్రామంలో ప్రచారానికి వెళ్లగా అక్కడ శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి ఆయనను కలసి మద్దతు తెలిపాడన్న కారణంతో వైసీపీ కార్యకర్తలు అతని వరిగడ్డితో ఉన్న ట్రాక్టర్‌ని తగుల బెట్టారు. ఇది హేయమైన చర్య ఈ ఘటనలో ఉదాసీనంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

మరో వైపు సీఎం సొంత జిల్లాలో శాంతి భద్రతలు సరిగా లేవు. పులివెందులలో తెలుగు దేశం పార్టీకి ఓటేస్తామన్న పాపానికి వృద్ధ దంపతులపై వైసీపీ గుండాలు దాడి చేశారు. వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఎంత మంది సీనియర్ అధికారులున్నా వారందరినీ కాదని రాష్ట్రడీజీపీగా రాజేంద్రనాధ్‌రెడ్డిని ముఖ్యమంత్రి నియమించారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిపై స్వామిభక్తి ప్రదర్శిస్తూ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. డీజీపీపై ఇప్పటికే పలు మార్లు ఈసీకి పిర్యాదు చేశాం. కానీ చర్యలు తీసుకోవడానికి ఈసీ మీనమేషాలు లెక్కిస్తోంది. జగన్ ఎక్కడ పర్యటనకు వెళ్లినా అక్కడి ఎస్పీలు, కమిషనర్లు జగన్ వచ్చే సమయానికి ఆ బస్సు డోర్ దగ్గర ఉండాలని డీజీపీ ఆదేశించటం సిగ్గుచేటు. ఇది సరికాదని వర్ల స్పష్టం చేశారు.

## మితిమీరిన స్వామిభక్తి

రాజేంద్రనాథ్‌రెడ్డి కంటే సీనియర్లు ఉన్నప్పటికీ ఆయననే డీజీపీగా నియమించడంతో మితిమీరిన స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నారు. శాంతి, భద్రతలను సక్రమంగా నిర్వహించే శక్తి డీజీపీకి లేకపోతే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసి, బాధ్యతల నుండి తప్పుకుని కేంద్ర బలగాలకు ఎన్నికల నిర్వహణ విధులు అప్పగించాలి. కడప జిల్లాలో శాంతి భద్రతలపై ఈసీ ప్రత్యేకంగా దృష్టి సారించాలి. వివేకా హత్యపై మాట్లాడొద్దు అంటూ కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నారు. వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరిపై మరో వేటు పడకుండా వారికి భద్రత కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరాము. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఎన్నికల సమయంలో విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశాలు నిర్వహించేం దుకు ప్రయత్నం చేస్తే ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని అడ్డుకుంది. మళ్లీ ఈనెల 23న విద్యార్థుల తల్లితండ్రులతో సమా వేశం నిర్వహిస్తారట. ఈ సమయంలో విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఏంటి? విద్యార్థుల తల్లితండ్రులకు వైసీపీకి ఓటేయమని ప్రవీణ్ ప్రకాష్ చెబుతారా? మరి లేకుంటే సమావేశం దేనికి నిర్వహిస్తున్నారు? జగన్ కి అనుకూలంగా పని చేస్తున్న ప్రవీణ్ ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరామని వర్ల రామయ్య చెప్పారు.



కుప్పం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళుతున్న వైసీపీ అభ్యర్థి భరత్ సతీమణి కారు

చైతన్యరథం

# దేశంలో ఎవరికీ లేని..

# చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏపీకి వరం

- పెట్టుబడులపై ఇప్పటికే సీఐఐ ప్రతినిధులతో చర్చలు
- ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారకుండా చట్టం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): దేశంలో మరెవరికీ లేని చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏపీకి మాత్రమే సొంతం, రాబోయే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించాక బాబు ఇమేజ్ తో రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువలా తరలివస్తాయని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కాజ గ్రామంలో ఎఆర్ హెూమ్స్ అపార్ట్‌మెంట్ వాసులతో సోమవారం యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ అనే ఒక యువకుడు మాట్లాడుతూ గత అయిదేళ్లుగా రాష్ట్రానికి చెందిన కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి, అలా వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి రప్పించడానికి మీ వద్ద ఉన్న వ్యూహం ఏమిటి అని ప్రశ్నించారు. దీనికి నారా లోకేష్ సమాధానమిస్తూ... గత ప్రభుత్వ హయాంలో తాము పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లినపుడు ఇతర దేశాల ప్రధానులు సైతం చంద్రబాబును గుర్తించి ఆయనతోపాటు మమ్మల్ని కూడా ఎంతో గౌరవించారు. సింగపూర్‌లో చంద్రబాబు పెట్టుబడుల కోసం వెళితే అక్కడి ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేసింది. అది చంద్రబాబుకు మాత్రమే దక్కిన అరుదైన గౌరవం. చంద్రబాబు సీఎం అవుతారన్న సంకేతాల నేపథ్యంలో రాష్ట్రానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్న పరిశ్రమల లిస్టు సిద్ధం చేయాల్సిందిగా సీఐఐ ప్రతినిధులకు చెప్పాం. ఇప్పటికే వారు ఆ పనిలో ఉన్నారు. అయితే ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారడం వల్ల పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో చౌకగా నిరంతర విద్యుత్ అందించాలన్న ఉద్దేశంతో యూనిట్ 2.45 కు సౌరవిద్యుత్ సంస్థలతో గత ప్రభుత్వం పీపీఏలు కుదుర్చుకుంది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక తెలివితక్కువ ముఖ్యమంత్రి జగన్ ఆ ఒప్పందాలను రద్దుచేసి ఓపెన్ మార్కెట్ లో యూనిట్ రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. ఆ భారమంతా ప్రజలపై నెట్టడంతో గతంలో వందల్లో వచ్చే కరెంటుబిల్లు ఇప్పుడు వేలల్లో వస్తోంది. పరిశ్రమల ప్రోత్సాహనికి ఒకసారి తెచ్చిన ఇన్సెంటివ్ పాలసీని తర్వాత ప్రభుత్వాలు మార్చకుండా చట్టం తేవాల్సి ఉంది. రాష్ట్ర ఖజానాకు పన్నుల రూపంలో అత్యధిక ఆదాయాన్నిచ్చే అమర్‌రాజా బ్యాటరీస్ పై కక్షగట్టిన ప్రస్తుత పాలకులు వివిధ ప్రభుత్వసంస్థలతో దాడులు చేయించారు. దీంతో 20వేల ఉద్యోగాలు కల్పించే లిథియం బ్యాటరీ యూనిట్ ను ఆ సంస్థ తెలంగాణాలో ఏర్పాటుచేసింది. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు, మైన్ష యజమానులు, ఉద్యోగులను సైతం వేధించారు. దీంతో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న ఐటీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బిగ్ డేటాను టీడీపీ హయాంలో 2016లోనే గుర్తించి అదానీ డాటా సెంటర్ కు విశాఖలో భూములు కేటాయించాం. తర్వాత ఆ సెంటర్ పొరుగు రాష్ట్రానికి తరలిపోయింది. చంద్రబాబునాయుడు సంపద సృష్టికర్త. హైదరాబాద్ ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అందరం కళ్లారా చూశాం. ఈసారి రాష్ట్రంలో పెట్టుబడుల రాబడికి పకడ్బందీ విధానాలతో సమగ్ర పాలసీ తెస్తామని లోకేష్ చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని కోట్లాది మంది యువత భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయి, ప్రజలంతా ఆలోచించి ఓటువేయాల్సి ఉందని లోకేష్ అన్నారు.

## విజయవాడ వైసీపీ నేత ఎంవీఆర్ చౌదరి టీడీపీలో చేరిక



అమరావతి (చైతన్యరథం): విజయవాడకు చెందిన వైసీపీ నేత మండవ వెంకట్రామ్ చౌదరి(ఎంవీఆర్ చౌదరి) తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎంవీఆర్ చౌదరితో పాటు విజయవాడ తూర్పు, పెనమలూరు నియోజకవర్గానికి చెందిన 50 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ సోమవారం ఉండవల్లి నివాసంలో యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి-సంక్షేమం సాధ్యం అని నమ్మి టీడీపీలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కలిసివచ్చే వారందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. కొత్తగా చేరిన వారు రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని, అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని లోకేష్ చెప్పారు.







## నూజివీడు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్!

**- యువనేత లోకేష్ సమక్షంలో 40 మంది టీడీపీలో చేరిక**







అమరావతి(చైతన్యరథం): నూజివీడు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పెనమలూరు ఎమ్మెల్యే, నూజివీడు టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో 40 మంది ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, వైసీపీ బీసీ, ఎస్సీ, యూత్ సెల్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవడానికి ప్రతిఒక్కరూ కలసి రావాలని అన్నారు. కొత్తగా చేరిన వారు వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తులిమిల్లి కృష్ణకుమారి, తులిమిల్లి రంగారావు, చీలి లక్ష్మి, చీలి అర్లప్ప, సాయిల పంగిడయ్య, మనికల వెంకటేశ్వరరావు, తాలకొండ నాగరాజు, తాలకొండ వెంకటేశ్వరరావు,పిన్నిబోయిన పంగిడయ్య, మనికల పొన్నయ్య, వలసపల్లి నారాయణ మూర్తి, కూరపాటి సత్యనారాయణ, వలసపల్లి పూర్ణచంద్రరావు, రాయల సూర్య నారాయణ, కురకుల ఏడుకొండలు, కాజా రాంబాబు,చెన్ను నాగయ్య, నీలం నల్లయ్య, వేమారెడ్డి చిట్టిబాబు, కాజా కిషోర్, కాజా



పోతురాజు, పాలకుర్తి కోటయ్య, సోలా లక్ష్మీదుర్గ, ముడి తిరుపతిరావు, బత్తుల మాధవరావు, చలసాని భాస్కర్, చల్లగుళ్ల నాగాంజనేయులు, పెనుగంటి నాగేశ్వరరావు,నత్తా నాగేశ్వరరావు,రెంటపల్లి సాయి కుమారి, రెంటపల్లి రాజ్‌కుమార్, బుర్రి సుధాకర్, కత్తుల కిషోర్‌కుమార్, కోల వెంటి ప్రేమ్‌చంద్, తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

# మంగళగిరి సమగ్రాభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళిక



- పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే యువతకు ఉద్యోగాలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీవిద్య పథకాలు మళ్లీ తెస్తాం
- అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశంలో యువనేత నారా లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి నాకు ప్రత్యేకమైన విజన్ ఉంది, పరిశ్రమలను రప్పించడం ద్వారా యువతకు స్థానికం గానే ఉద్యోగాలు కల్పిస్తా, దేశం మొత్తమ్మీద అభివృద్ధికి కేరాఫ్ గా మంగళగిరిని తయారు చేస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాజ సమీపంలోని ఏఆర్ హోమ్స్, జాస్మిన్ అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. కాజకు చెందిన దానబోయిన రామరాజు నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను లోకేష్ మర్యాదపూర్వకంగా కలు సుకున్నారు. ఇటీవల రామరాజు కుటుంబంలో వివాహ కార్యక్రమంతోపాటు గృహప్రవేశం జరిగింది. అపార్ట్ మెంట్ వాసులతో లోకేష్ మాట్లాడుతూ... 25(ఏళ్లుగా మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామ కృష్ణారెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదు. మంగళగిరికి ఒక్క పరిశ్రమ తేలేదు, ఒక్క ఇంటిపట్టా ఇవ్వలేదు.

గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా సొంత నిధులతో మంగళగిరి ప్రజల కోసం 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రతిపక్షంలో ఉన్నా టీపీవో కంపెనీ తీసుకువచ్చి 150మందికి ఉద్యోగాలు కల్పించాం. మంగళగిరిని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా. మీ అందరి ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యాక మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపడతాం.

కృష్ణా జలాలను శుద్ధి చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. బ్లాక్ డెవలప్‌మెంట్ మోడల్‌లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం. పార్క్‌లు, ఆరోగ్య కేంద్రాలు, ఆట స్థలాలు నిర్మిస్తాం. అనంతరం జోన్ మోడల్‌లో పెద్దపెద్ద పార్క్ లు ఏర్పాటు చేస్తామని లోకేష్ చెప్పారు.

### మంగళగిరిని గోల్డ్‌హబ్‌గా మారుస్తాం

మంగళగిరి నియోజకవర్గంలో స్వర్ణకార వృత్తిపై ఆధారపడి ఎక్కువమంది జీవనం సాగిస్తున్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం 50 నుంచి 100ఎకరాల్లో గోల్డ్‌హబ్ ఏర్పాటుచేస్తాం. దీంతో 30 నుంచి 40వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవ కాశాలు లభిస్తాయి.

తనిష్క్, జాయ్ అలుక్కాస్ వంటి జ్యూయెలరీ సంస్థలతో ఒప్పందం చేసుకుని ఇక్కడే ఆభరణాలు, ల్యాబ్ డైమండ్స్ తయారీని ప్రోత్సహిస్తాం. ఆభరణాల తయారీ అంటే మంగళగిరి గుర్తుకువచ్చేలా అభివృద్ధి చేస్తాం. స్వర్ణకారుల నైపుణ్యాలను పెంచు తాం. గత టీడీపీ ప్రభుత్వంలో మంగళగిరికి అనేక ఐటీ పరిశ్రమలు రప్పించాం. రాబోయే కూటమి ప్రభుత్వంలోనూ ఐటీ పరిశ్రమలు తీసుకువస్తాం. మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దాలన్న నా సంకల్పానికి ప్రజలంతా అండగా నిలవాలి, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని లోకేష్ కోరారు.

### లోకేష్ దృష్టికి అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు

కాజ ఏఆర్, జాస్మిన్ అపార్ట్‌మెంట్ వాసులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. వర్షం వచ్చినపుడు మా ప్రాంతంలో రోడ్లు పిల్లకాల్వలను తలపిస్తున్నాయి. సిమెంటు రోడ్లు, మౌలిక సదుపాయా లు కల్పించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ప్రధాన రహదారి వరకు కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలి. మున్సిపల్ వాటర్ సౌకర్యం కల్పించాలి. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలి. కాలేజీల్లో విద్యాదీవెన కింద ఫీజులు చెల్లించకపోవడంతో 3నెలల కోసారి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు. పీఆర్సీ, అలవెన్సులు, మెడికల్ బిల్లులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టారని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక ఆరునెలల్లో అపార్ట్‌మెంట్ వాసులు చెప్పిన రోడ్లు, కరెంటు పోల్స్ ఏర్పాటుచేస్తాం.

ఆ తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఇంటింటికీ కుళాయి అందజేసి తాగునీరు అందిస్తాం. విద్యాదీవెన పథకాన్ని రద్దుచేసి పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తెస్తాం. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌తో కళాశాలల్లో ఉన్న సర్టిఫికెట్లను విద్యార్థులకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటాం. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ పథకాలను పునరుద్ధరిస్తాం. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ దశలవారీగా చెల్లిస్తామని లోకేష్ చెప్పారు.













# టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు..

# ఉప్పొంగిన జనవాహిని!

- వార్ వన్‌సైడ్ అయినట్లుగా కదలివచ్చిన అశేష ప్రజానీకం
- వెలవెలపోయిన వైసీపీ నేతల నామినేషన్ల ర్యాలీలు
- డబ్బులిస్తామన్నా వైసీపీ అభ్యర్థుల ర్యాలీలకు జన స్పందన కరువు
- గట్టిగా లెక్క పెడితే వంద మంది కూడా దాటని అనుచరులు

అమరావతి,చైతన్యరథం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమైపోయిందని మరోసారి సుస్పష్టమైంది. ఎన్నికలకు ఇంకా 21 రోజులు ఉండగానే నామినేషన్ల పర్వంలోనే వైసీపీ నేతలు అసలు పోటీలో ఉన్నారా.. లేరా అనే విధంగా తేలిపోయారు. ఒకవైపు టీడీపీ అభ్యర్థులు సమరోత్సాహంతో అశేష ప్రజానీకం తోడురాగా భారీ ర్యాలీలతో వెళ్లి నామినేషన్లు వేస్తున్నారు. సోమవారం నాడు టీడీపీ అభ్యర్థులు భారీ ర్యాలీలతో రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు వెళ్లి నామినేషన్లు వేశారు. వీరికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. టెక్కలిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెంట ఆ పట్టణ ప్రజలంతా కదలి వచ్చారా అన్నట్లుగా భారీ ర్యాలీతో సాగారు. ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడు తో కలిసి టెక్కలి పట్టణ వీధుల్లో యాత్రగా బయల్దేరగా ప్రజలంతా స్వచ్ఛందంగా వారిని వెన్నంటారు. ఇళ్లలో ఉన్న ప్రజలు సైతం బయటకు వచ్చి వారికి దీవెనలు అందజేసి గెలుపు మీదే అంటూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఇక గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ న భూతో న భవిష్యత్ అన్నట్లుగా సాగింది. వారు యాత్రగా వచ్చిన ప్రాంతమంతా పసుపు, తెలుపు, కాషాయ రంగులతో నిండిపోయాయి. వారి వెంట వేలాది మంది నడిచారు. మధ్యమధ్యలో పెద్ద పెద్ద గజమాలలతో వీరికి స్వాగతం పలికారు. వీరి నామినేషన్ కార్యక్రమం ఎంతో కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు, సానుభూతిపరులు చిందులు వేస్తూ, పాటలు పాడుతూ, నినాదాలు ఇస్తూ ఎంతో హుషారుగా ర్యాలీతోపాటు సాగారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ లో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియకు స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. వేమూరు అసెంబ్లీ అభ్యర్థి నక్కా ఆనందబాబు నామినేషన్ ర్యాలీలో కూడా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అటు కృష్ణా జిల్లాలోనూ మైలవరం అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ అభ్యర్థి తంగిరాల సౌమ్య, తిరువూరు అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఈస్ట్ అభ్యర్థి గద్దె రామ్మోహన్ నామినేషన్ల ర్యాలీలు కూడా అట్టహాసంగా సాగాయి. ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనాలు పట్టారు. పండుగ వాతావరణంలా నామినేషన్ల ప్రక్రియ సాగింది. పాయకరావుపేటలో వంగలపూడి అనిత, పెద్దాపురంలో నిమ్మకాయల చినరాజప్ప, ఉండిలో రఘురామకృష్ణరాజు నామినేషన్ల ర్యాలీలు ప్రజలతో కిక్కిరిసి పోయాయి. ఐదేళ్లుగా ధ్వంసమైన రాష్ట్రాన్ని ఇక పునర్నిర్మించుకోబోతున్నామనే ఆనందం ఈ ర్యాలీల్లో పాల్గొన్న ప్రజల్లో కనిపించింది. ఇక రాష్ట్రానికి, తమకు మంచి రోజులు వస్తున్నాయనే ఆనందం ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, ర్యాలీకి మద్దతు తెలిపిన సామాన్యులను చూస్తే అర్థమైపోతోంది.

**వెలవెల పోయిన వైసీపీ నేతల నామినేషన్ల ర్యాలీలు**

సోమవారం నాడు వైసీపీ నేతలు కూడా నామినేషన్లు వేశారు. వీరి నామినేషన్లకు జనస్పందన లేక బోసిగా కనపడ్డాయి. పిఠాపురంలో నామినేషన్ వేసేందుకు బయల్దేరిన వంగా గీతా వెనుక గట్టిగా లెక్కపెడితే వంద మందికి మించి లేరు. ఇక కొల్లూరు విధ్వంసకారిగా పేరొందిన విజయవాడ సెంట్రల్ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయల్దేరగా ప్రజలు ఆయన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. సీఎంపై గులకరాయి వేసిన ఘటనలో తన కంటికి దెబ్బతగిలిందంటూ పెద్ద కట్టుకట్టుకొని సానుభూతి కోసం ఎంతో ప్రయత్నించినా.. నామినేషన్ రోజున వెల్లంపల్లి వెనుక ఎవ్వరూ లేరు. దారి వెంట ఆయన నడుచుకుంటూ వెళ్తూ ప్రజలకు అభివాదం చేసినా ఎవ్వరూ తిరిగి స్పందించలేదు. తమ ర్యాలీలకు ప్రజలను పిలిచినా రాకపోవడంతో అది మంచిదే కిక్కురుమనకుండా ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లాంటి వాళ్లు గుట్టుచప్పుడు కాకుండా వెళ్లి నామినేషన్ వేసి వచ్చారు. ఇలా రాష్ట్రంలో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలన్నీ ఇలాగే సాగాయి. ఏ మాత్రం ఊపు, ఉత్సాహం లేదు. విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనాని నామినేషన్ కార్యక్రమం కూడా ఇదే విధంగా సాగింది. ఆయన ఎక్కిన జీప్‌పైన, చుట్టూ ఉన్న నేతలే తప్ప వారి కార్యక్రమాన్ని అనుసరించిన ప్రజలు పట్టుమని పదిమంది కూడా లేరు. పెద్ద ఎత్తున డబ్బులు ఆశచూపినా, వాహనాలు పెట్టినా ప్రజల నుండి మాత్రం స్పందన రావడం లేదు. తాజాగా సీఎం జగన్‌రెడ్డి తరపున పులివెందులలో ఆయన బంధువు వైఎస్ మనోహర్‌రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 25న జగన్ స్వయంగా పులివెందులలో నామినేషన్ వేస్తారు.

**వార్ వన్‌సైడ్..!**

రానున్న ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అని చెప్పడానికి సోమవారం నామినేషన్ల పర్వాన్ని చూస్తే అర్థమౌతోంది. వైఎస్ జగన్‌రెడ్డి పాలనను ప్రజలు ఎంత చీదరించుకుంటున్నారో టీడీపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలకు ప్రజల నుండి వచ్చిన స్పందన చూస్తుంటేనే అర్థమై పోతోంది. ఐదేళ్ల పాటు పెంచి పోషించిన ధ్వంసపు పాలన అంతా ఎన్‌డీయే సమయం దగ్గర పడినంత సంబరం ర్యాలీలకు మద్దతు తెలిపిన ప్రజల్లో కనిపించింది. ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఒక పెద్ద వేవ్‌గా మారి రేపు ఈవీఎంలలో కూటమి అభ్యర్థులను గెలిపించబోతున్నదని ఎన్నికలకు 21 రోజుల ముందే అర్థమవుతోంది.



టెక్కలిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు జననీరాజనం



ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియకు భారీ మద్దతు



పర్చూరు టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ర్యాలీలో జన వాహిని



గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కు భారీ ప్రజా స్పందన



పిఠాపురంలో వైసీపీ అభ్యర్థి వంగా గీతా నామినేషన్ ర్యాలీకి ప్రజా స్పందన కరువు

# పరిశ్రమల కోసం మెరుగైన పాలసీ!

- మన ప్రాంతంలోనే బిడ్డలకు ఉద్యోగాలు కల్పిస్తాం
- అధిక ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహకాలు
- కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ కార్మికులతో నారా లోకేష్



దుగ్గిరాల(చైతన్యరథం): ఉద్యోగాలు, ఉపాధి కోసం బిడ్డలు ఇతర రాష్ట్రాలకు వెళ్లి బతుకుతున్నాం. మన రాష్ట్రంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి మనబిడ్డలకు స్థానికంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం మంచికలపూడిలోని కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ ప్రతినిధులతో యువనేత సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం అక్కడి కార్మికులను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ... పరిశ్రమల ఏర్పాటు విషయంలో మెరుగైన పాలసీ తీసుకువస్తాం. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయి. అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకువచ్చాం. దానికి అనుబంధంగా పందలాది పరిశ్రమలు వచ్చాయి. దీంతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. నేడు ఒక్క కియా పరిశ్రమ వల్లే అనంతపురం ప్రజల తలసరి ఆదాయం రూ.30వేలు పెరిగింది. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. మంగళగిరిలో లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా పనిచేస్తాం. పరిశ్రమల ఏర్పాటు ద్వారానే పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇందుకోసం రెడ్ కార్పెట్ వేసి ఆయా పరిశ్రమలను ఆహ్వానించాలి. దుగ్గిరాలకు కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ వచ్చి 30 సంవత్సరాలు దాటింది. ఆ తర్వాత ఈ ప్రాంతానికి ఒక్క పరిశ్రమ రాలేదు. ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉంది. మంగళగిరి రూపురేఖలు మార్చడానికి నేను వచ్చా. జగన్ అమరావతి పనులు కొనసాగించి ఉంటే.. యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి. ఆనాడు హైదరాబాద్ లో చంద్రబాబునాయుడు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కంప్యూటర్లు అన్నం పెడతాయా అని హేళన చేశారు. నేడు 15 లక్షల మంది ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే అమరావతిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. అభివృద్ధితో పాటు గ్రామాల్లో సమస్యలను కూడా పరిష్కరించాలి. ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరు మన రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో ఆలోచించి రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా సంకల్పం. ఇందుకు కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ ప్రతినిధులు కూడా తమ సంస్థను విస్తరించి, అదనపు ఉద్యోగాల కల్పనకు కృషిచేయాలని కోరారు. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఎక్కువ ఉద్యోగాలిచ్చే సంస్థలకు ప్రోత్సాహకాలు, అవసరమైన అన్ని సహాయ, సహకారాలు రాబోయే ప్రజాప్రభుత్వంలో తాము అందిస్తామని లోకేష్ చెప్పారు.







# సమస్యలపై ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసుపెట్టారు!

### - పెనుమూలి రచ్చబండ సభలో లోకేష్ వద్ద మైనారిటీ మహిళ ఆవేదన

దుగ్గిరాల(చైతన్యరథం): సమస్యలపై ప్రశ్నించినందుకు మహిళను అని కూడా చూడకుండా వైసీపీ నాయకులు తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించారని ఓ మైనారిటీ మహిళ సోమవారం యువనేత నారా లోకేష్ ఎదుట వాపోయింది. దుగ్గిరాల మండలం పెనుమూలి గ్రామంలో రచ్చబండ సందర్భంగా సాబియా సుల్తానా అనే మహిళ తన గోడు విన్నవిస్తూ... నేను సంగం డెయిరీ పార్లర్ నడుపుకుంటూ ఇద్దరు బిడ్డలతో జీవనం సాగిస్తున్నాను. వర్షం పడితే మా వీధుల నుంచి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నాం. గ్రామంలో కాల్వల్లో పూడిక తీయడంలేదు. అన్న సమస్యల పరిష్కారం విషయంలో చేయాలని ఎమ్మెల్యేని అడిగినందుకు నాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించారు. వేళ పాలా లేకుండా ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తుండటంతో కొన్నిరోజులు ఊరువదిలి పొలాల్లో ఉండాల్సివచ్చింది. సమస్యలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా అంటూ సుల్తానా ఆక్రోశం వ్యక్తంచేసింది. యువనేత లోకేష్ స్పందిస్తూ... జగన్ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను రాజకీయాల కోసం ఉపయోగిస్తూ భ్రష్టు పట్టించారు. నాపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసుతో సహా 23కేసులు బనాయించారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడకూడదని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు కూడా పలువురిపై కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మరికొద్ది రోజుల్లో ప్రజాప్రభుత్వం వచ్చాక ఎవరైతే దర్పాన్ని ఉపయోగించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి ఉద్యోగాలనుంచి తొలగిస్తాం, జైలుకు కూడా పంపిస్తాం. కొద్దిరోజులపాటు ధైర్యంగా ఉండాలని లోకేష్ భరోసా ఇచ్చారు.









# అభివృద్ధి చేసి మంగళగిరి ప్రజల మన్ననలు పొందుతా!

- ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తా
- అహర్నిశలు శ్రమిస్తా... మంగళగిరి ప్రజల మనసు గెలుస్తా
- దుగ్గిరాల మండలం రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్



మంగళగిరి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో గెలుపొందాక మంగళగిరి నియోజకవర్గాన్ని దేశం మొత్తమ్మీద ఆదర్శంగా అభివృద్ధి చేస్తా, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం దుగ్గిరాల మండలం పెనుమూలి, చిలువూరు, తుమ్మపూడి గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే ఐదేళ్లలో మంగళగిరిని ఊహించని విధంగా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతా. ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తా. అహర్నిశలు శ్రమించి మంగళగిరి నియోజకవర్గ ప్రజల మనసు గెలుస్తా. 25 సంవత్సరాలుగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన వారు చేయని సంక్షేమ కార్యక్రమాలను సొంతంగా చేపట్టాం. నియోజకవర్గం తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. కృష్ణానది నుంచి పైప్ లైన్ ద్వారా 24గంటలూ ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తా. మురుగునీరు పంట పొలాల్లో కలవకుండా చర్యలు చేపడతాం. మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు రప్పించి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం. రాష్ట్రం మొత్తమ్మీద ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది మా సంకల్పం. గత ఎన్నికల్లో ఓడిపోయినా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పనిచేయాలనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చాను. ఓటమి నాలో కసి పెంచింది, మంగళగిరి సొంతం అనుకొని సేవలందిస్తున్నా. మంగళగిరి చరిత్రలోనే మార్చి నెం.1గా తీర్చిదిద్దే బాధ్యత నాది. అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించండి. ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత గట్టిగా పోరాడి నియోజకవర్గానికి నిధులు తెస్తానని లోకేష్ అన్నారు.

## పన్నుల బాదుడుతో ప్రజల నడ్డివిరిచిన జగన్

ప్రజలకు పరిపాలనాపరమైన ఇబ్బందులు ఇచ్చి పది కొట్టేయడం లో జగన్ దిట్ట. ఐదేళ్లలో కరెంటు బిల్లులు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. యువగళం సందర్భంగా నేను రాష్ట్ర వ్యాప్తంగా 3132కి.మీ.ల పాదయాత్ర చేశా. ఆ సమయంలో నా దృష్టికి వచ్చిన సమస్యలు చెప్పాక చంద్రబాబు, పవనన్న సూపర్ -6 పథకాలను ప్రకటించారు. ఎన్నికలయ్యాక వాటిని అమలుచేసే తీరుతాం. జగన్‌కు శవరాజకీయాలు చేయడం అలవాటుగా మారింది. ఈ నెలలో పెన్షన్లు సకాలంలో ఇవ్వకుండా 32మంది వృద్ధులను పొట్టనపెట్టుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను 4వేలకు పెంచుతాం. వాలంటీర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఇతర సంక్షేమ కార్యక్రమాలు కూడా వారి ద్వారా అందిస్తాం. మైనారిటీ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మొద్దు. 2014లో బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగనీయలేదు. జగన్ అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫా, దుల్హన్ వంటి పథకాలను రద్దుచేశారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం, పలమనేరులో మిస్బాను ఆత్మహత్యకు ప్రేరేపించారు. నర్సరావుపేటలో ఇబ్రహీంను హత్య చేశారు. మైనారిటీలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాది. కులమతాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం.

## లోకేష్ దృష్టికి పెనుమూలి, చిలువూరు సమస్యలు

రచ్చబండ సందర్భంగా పెనుమూలి గ్రామస్తులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వల్లభాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. దీనిని పూర్తిచేసి హైలెవల్ చానల్‌ను నిర్మిస్తే చిలువూరు, కొండూరు, పెనుమూలి, కొలకలూరు గ్రామాల పరిధిలో 3400 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. కౌలు రైతులకు కూడా ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలి. గతంలో 250వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు 700వస్తోంది. బిల్లులు విపరీతంగా పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం. పక్కాఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. గ్రామంలో మాల, మాదిగ శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి. మా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. చిలువూరు గ్రామస్తులు తమ సమస్యలు చెబుతూ... గ్రామానికి రావడానికి వీలుగా రైల్వే ట్రాక్ వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి. దళిత శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి. గ్రామంలో ప్రభుత్వ హైస్కూలు ఏర్పాటుచేయాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలి. నిమ్మ, సపోటా రైతులకు మద్దతు ధర కల్పించాలి. వీర్లపాలెంగా డి.ఫారాలు ఉన్నవారికి ఇళ్లపట్టాలు ఇవ్వాలి. పరిసరాలలో అర్హులైన వారికి ఇళ్లు నిర్మించాలి. గ్రామపొలాల్లో పాములు అధికంగా ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగాలు కల్పించాలి. పరిపాలక అనుమతి విధానం చేపట్టి వైద్యసేవలందించాలని కోరారు. గుంటూరు-విజయవాడల నుంచి చిలువూరుకు బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభాపురం లిఫ్ట్ ఇరిగేషన్, హైలెవల్ ఛానల్ పనులను పూర్తిచేస్తాం. కౌలురైతులకు కూడా ఆర్థికసాయం అందేలా గత చట్టాన్ని అమలుచేస్తాం. జనాభా దామాషా ప్రాతిపదికన దళితుల శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తాం. పేదలకు పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. పెనుమూలి, చిలువూరు గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తాం. చిలువూరు రైల్వేట్రాక్ వద్ద అండర్ పాస్ ఏర్పాటుచేస్తాం. పాముకాట్ల సమస్యను ప్రత్యేకంగా పరిగణించి నివారణకు చర్యలు తీసుకుంటాం. డి.ఫారం పట్టాలను రెగ్యులరైజ్ చేస్తాం. విద్యార్థుల సంఖ్యను బట్టి హైస్కూలు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.











# జగన్ అరాచకాలు, దోపిడీకి వాళ్లే దన్ను!

- డిప్యుటేషన్‌పై వచ్చి రాష్ట్రంలో పాతుకుపోయిన అధికారులను బదిలీ చేయాలి: విజయకుమార్
- మెజారిటీ అధికారులు జగన్‌రెడ్డి సామాజిక వర్గంవారే
- నిబంధనలను కాదని, అడ్డగోలుగా తప్పుడు పనులు
- ఈసీని కలిసి బదిలీ చేయాలని కోరతాం



### డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను బదిలీ చేయాలి

### ఐపీఎస్‌లు కాకపోయినా..

### డిప్యుటేషన్ మీద వచ్చి అడ్డగోలుగా వైసీపీ ప్రభుత్వ సేవలో తరిస్తున్న కొందరు అధికారుల వివరాలు పరిశీలిస్తే..

# ఎన్‌ఆర్‌ఐలను టెర్రరిస్టులుగా చిత్రీకరిస్తున్న వైసీపీ

- ఎన్‌ఆర్‌ఐలు టీడీపీకి మద్దతు ఇవ్వడం దేశద్రోహమా?
- జన్మనిచ్చిన నేల రుణం తీర్చుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరాం ఆగ్రహం



# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## విజయనగరం జిల్లాను విస్మరించాడు

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- మరో మోసం చేయడానికి జగన్ రెడ్డి బస్సుయాత్ర
- అమలుకు నోచుకోని 85 శాతం గత హామీలు
- జిల్లాకు ఇచ్చిన 50 హామీల్లో 99% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర నేడు విజయనగరం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో మొదటి రోజు బస్సుయాత్రలో భాగంగా విశాఖలోని ఎండాడ నుంచి ఆనందపురం తగరపువలస మీదుగా చింతలవలస, భోగాపురం మీదుగా ...

### విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తన మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగానూ పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ... కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 68 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. ... 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించి ...

### విజయనగరం జిల్లాను విస్మరించాడు

గత పాదయాత్రలో విజయనగరం జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 50హామీలివ్వగా ... 99శాతం హామీలు అమలుకు నోచుకోలేదు. విజయనగరం జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. జ్యూట్ మిల్లులు, ఫెర్రో అల్లాయిస్, స్పిన్నింగ్ మిల్లులు, షుగర్ మిల్లులు, పారిశ్రామిక యూనిట్లు తెరిపిస్తా.
2. రామతీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తా.
3. ...
4. ...
5. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్ తెరిపిస్తా.
6. ...
7. ...
8. భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి చేస్తా.
9. ...
10. ...
11. ...
12. తోటపల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తా.
13. ...
14. ...
15. ...
16. ...
17. ...
18. ...
19. ...
20. ...
21. ...
22. ...
23. ...
24. ...
25. ...
26. ...
27. ...
28. ...
29. ...
30. ...
31. ...
32. ...
33. ...
34. ...
35. ...
36. ...
37. ...
38. ...
39. ...
40. ...
41. ...
42. ...
43. ...
44. ...
45. ...
46. ...
47. ...
48. ...
49. ...

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా విజయనగరం జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. ...

## టూకీగా..

### శ్రీకాళహస్తి ఆలయ వెండిని ఎమ్మెల్యే అమ్ముకున్నారు

...

### టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి

...

### టీడీపీ కార్యకర్తపై దాడి, బైక్ ధ్వంసం

...

### వైసీపీకి కురబ కార్పొరేషన్ చైర్మన్ రాజీనామా

...

### భీమిలిలో టీడీపీలోకి జోరుగా చేరికలు

...

## హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య...

### పవన్ సభలు వాయిదా

పిఠాపురం: హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య కారణంగా జనసేనాని పవన్ కల్యాణ్ ... సభలు వాయిదా పడ్డాయి. ...

## జగన్ ఆస్తులు రూ. 529 కోట్లు

**భారతి ఆస్తులు రూ. 175 కోట్లు**

**ఇద్దరు కుమార్తెల పేరిట రూ. రూ. 75 కోట్లు**

కడప: ఎన్నికల అఫిడవిట్‌లో సీఎం జగన్ ఆస్తుల వివరాలు వెల్లడించారు. జగన్ పేరున రూ.529 కోట్ల ఆస్తులున్నాయి. ... భారతి పేరుతో ... రూ.175 కోట్లు ... రూ. 14 కోట్లు అప్పున్నట్లుగా తెలిపారు.

## టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులు దుర్మార్గం

- ఓటమి భయంతోనే వైసీపీ దాడులు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ



అమరావతి: నామినేషన్ వేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేయడం వారిలోని ఓటమి భయానికి నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. ...

చైతన్యరథం

# టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర కమిటీలో అదనపు నియామకాలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ ప్రొఫెషనల్ వింగ్స్ రాష్ట్ర కమిటీలో కొన్ని అదనపు నియామకాలు చేశారు. మరికొందరు నేతలకు కమిటీలో అవకాశం కల్పించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ స్టేట్ కమిటీ (అదనం)

| వరుస సంఖ్యా | పార్లమెంట్ | అసెంబ్లీ | పేరు | హొదా |
|---|---|---|---|---|
| 1 | ఏలూరు | కైకలూరు | రాజు బండి | ఉపాధ్యక్షుడు |
| 2 | తిరుపతి | సూళ్లూరుపేట | ధర్మ మోహన్ గాడి | ఉపాధ్యక్షుడు |
| 3 | చిత్తూరు | కుప్పం | డాక్టర్ వెంకటేష్ | ఉపాధ్యక్షుడు |
| 4 | హిందూపూర్ | రాప్తాడు | పాండు తలపనేని | ఉపాధ్యక్షుడు |
| 5 | కాకినాడ | పెద్దాపురం | మాచర్ రావు | జనరల్ సెక్రటరీ |
| 6 | నర్సరావుపేట | చిలకలూరుపేట | సిద్ధార్థ తాళ్లూరి | జనరల్ సెక్రటరీ |
| 7 | నెల్లూరు | నెల్లూరు | సురేంద్ర నరాల | జనరల్ సెక్రటరీ |
| 8 | విజయనగరం | రాళ్లతో కొట్టడం | సతీష్ అవలా | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| p9 | ఏలూరు | దెందులూరు | రమేష్ తాళ్లూరి | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| 10 | విజయవాడ | మైలవరం | ప్రసాద్ చిమ్మ | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| 11 | తిరుపతి | గూడూరు | పూజిత అరవ | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| 12 | రాజంపేట | పుంగనూరు | షేక్ సాహీర్ | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| 13 | రాజంపేట | పుంగనూరు | సునీల్ కుమార్ | ఆర్గనైజింగ్ సెక్రటరీ |
| 14 | కాకినాడ | పిఠాపురం | మణిదీప్ సిరికి | రాష్ట్ర కార్యదర్శి |
| 15 | కాకినాడ | కాకినాడ రూరల్ | నమ్రత యంత్రాప్రగడ | రాష్ట్ర కార్యదర్శి |
| 16 | కాకినాడ | పెద్దాపురం | నాగభూషణం తోట | రాష్ట్ర కార్యదర్శి |
| 17 | రాజమండ్రి | గోపాలపురం | ఈశ్వర్ రావు | రాష్ట్ర కార్యదర్శి |
| 18 | నరసాపురం | పాతిపెట్టు | సుశీల | రాష్ట్ర కార్యదర్శి |
| 19 | మచిలీపట్నం | పెనమలూరు | నిరుపమ | రాష్ట్ర కార్యదర్శి |
| 20 | చిత్తూరు | GD నెల్లూరు | కుమార స్వామి | రాష్ట్ర కార్యదర్శి |

# టీడీపీ ప్రొఫెషనల్స్ వింగ్ పార్లమెంటు కమిటీల్లోకి కొత్త నియామకాలు

టీడీపీ ప్రొఫెషనల్స్ వింగ్ పార్లమెంటు కమిటీల్లోకి కొత్త నియామకాలు చేపట్టారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్లను నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

| తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ పార్లమెంట్ కమిటీ | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | పార్లమెంట్ | అసెంబ్లీ | పేరు | హెూదా |
| 1 | విశాఖపట్నం | విశాఖపట్నం తూర్పు | లచ్చిరెడ్డి ఉదయ కుమార్ | జనరల్ సెక్రటరీ |
| 2 | విజయవాడ | మైలవరం | గరిమెళ్ల వెంకట శ్రీ తేజ | జనరల్ సెక్రటరీ |
| 3 | గుంటూరు | గుంటూరు వెస్ట్ | వెంకట రమణ రావిళ్ల | అధ్యక్షుడు |
| 4 | గుంటూరు | గుంటూరు వెస్ట్ | వంశీ కృష్ణ బిల్లిపాటి | జనరల్ సెక్రటరీ |
| 5 | గుంటూరు | గుంటూరు | కావ్య కిరణ్ | జనరల్ సెక్రటరీ |
| 6 | మచిలీపట్నం | అవనిగడ్డ | కృష్ణకాంత్ | అధ్యక్షుడు |
| 7 | నరసరావుపేట | నరసరావుపేట | శశిధర్ పులివర్తి | అధ్యక్షుడు |
| 8 | నరసరావుపేట | నరసరావుపేట | నూరుల్ హుస్సేన్ | జనరల్ సెక్రటరీ |
| 9 | చిత్తూరు | చంద్రగిరి | పోలవరం వంశీకుమార్ చౌదరి | జనరల్ సెక్రటరీ |
| 10 | ఒంగోలు | మార్కాపురం | బండారు వెంకట రవిచంద్రబాబు | అధ్యక్షుడు |
| 11 | ఒంగోలు | ఒంగోలు | కృష్ణ సింగమనేని | జనరల్ సెక్రటరీ |
| 12 | ఒంగోలు | కొండపి | నాగార్జున | జనరల్ సెక్రటరీ |
| 13 | రాజమండ్రి | రాజానగరం | రాజేష్ చౌదరి | జనరల్ సెక్రటరీ |
| 14 | కాకినాడ | కాకినాడ అర్బన్ | శివాజీ నల్లమిల్లి | జనరల్ సెక్రటరీ |
| 15 | విజయవాడ | తిరువూరు | డొబ్బల సందీప్ | జనరల్ సెక్రటరీ |

| బ్రాహ్మణ సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్లు | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | పార్లమెంట్ | నియోజకవర్గం | పేరు | హెూదా |
| p1 | అరకు | కురుపాం | రంజిత్ కుమార్ నాయక్ | కన్వీనర్ |
| 2 | విశాఖపట్నం | విశాఖపట్నం వెస్ట్ | వంగూరి గణేశ్వరరావు | కన్వీనర్ |
| 3 | అనకాపల్లి | మాడుగుల | దుర్వాసుల రామశాస్త్రి | కన్వీనర్ |
| 4 | అమలాపురం | పి.గన్నవరం | రాణి శ్రీనివాస శర్మ | కన్వీనర్ |
| 5 | కాకినాడ | కాకినాడ సిటీ | హెూతా రవి ప్రశాంత్ కుమార్ | కన్వీనర్ |
| 6 | రాజమండ్రి | రాజమండ్రి నగరం | బమిడిపల్లి వెంకట రమణ మూర్తి | కన్వీనర్ |
| 7 | ఏలూరు | ఏలూరు | మైలవరపు బాల సుబ్రహ్మణ్య శర్మ | కన్వీనర్ |
| 8 | విజయవాడ | విజయవాడ వెస్ట్ | కప్పగంతు శివరామశర్మ | కన్వీనర్ |
| 9 | హిందూపూర్ | హిందూపూర్ | మురళీ దేశాయ్ | కన్వీనర్ |
| 10 | నెల్లూరు | నెల్లూరు | అద్దంకి సుమతి | కన్వీనర్ |
| 11 | రాజంపేట | రాజంపేట | గాదె ఆది నారాయణరావు | కన్వీనర్ |
| 12 | కడప | కడప | ఇట్టుకలపాటి జనార్ధన్ | కన్వీనర్ |

పుణ్యభూమి నా దేశం నమో నమామి

చైతన్యరథం

## సంపాదకీయం

# అంపశయ్యపై వైద్యం!

జగన్ బూరుదునిప్పి లేవిక్కి దద్దినా.. బద్ద బద్దలైనా పద్దాడు..!

వైద్యం మీద -జగన్ మాటలు కోటలు దాటాయి తప్ప చేతలు ఇంచు సాగలేదు. జగనంటే -చెప్పేది ఒకటి చేసేది మరొకటి! జగనంటే -చెప్పింది చెయ్యని వాడు! రాష్ట్రంలోని వైద్యరంగాన్ని ఎవరెస్ట్ శిఖరాగ్రానికి చేరుస్తున్న జగన్ -పాతాళంలో కప్పెట్టేశారు. ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ పరమ బాధ్యతని ప్రకటించారు. కానీ -నవ్యాంధ్రుడికి మెరుగైన వైద్యాన్ని మాత్రం అందని ద్రాక్షే చేశారు. ఒక్క తెలుగు రాష్ట్రం వైద్య రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తుంటే.. నవ్యాంధ్ర పాలక మహాశయుడు మాత్రం వైద్యాన్ని వెంటిలేటర్ పైకి ఎక్కించారు. గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం డోలీలే దిక్కయ్యాయి...

[illegible]

## మాటకు మాట

**జగన్ చెప్పనవే కాదు, చెప్పనివి కూడా అమలు చేసి చూపించారు: సజ్జల రామకృష్ణారెడ్డి**



జగన్ మేడ్ ఈజీ.. 99 శాతం నెరవేర్చాం చెప్పనివేవో రాష్ట్రంలో చెప్పలేము..

[illegible]



# జగన్ కాటుకు ఓటు దెబ్బ!

**రాష్ట్రం వేరుపడినప్పుడు విస్మరించిన విభజిత ఆంధ్రకు -ఐదేళ్లకాలంలోనే జవసత్వాలు అందించాడు అకుంఠిత దీక్షాదక్షుడు చంద్రబాబు. ప్రజావేదిక నుంచి మొదలై ప్రజల బతుకుల వరకూ -ఐదేళ్ల విధ్వంస పాలకుడి పిలుపులో నవ్యాంధ్ర పరిశ్రమ పెరిగిపోయిందన్నది కళ్లముందు కనిపిస్తున్న దృశ్యం. ఇప్పుడు అధికారంలోకి రావున్న చంద్రబాబు -నవ్యాంధ్ర నిర్మాణాన్ని మళ్లీ పునాదుల నుంచి మొదలుపెట్టాల్సిన దుస్థితి తెచ్చింది ముమ్మాటికీ విధ్వంస పాలకుడే. నియంతల పాలనలో కూడా జరగనంత అన్యాయం -ఐదేళ్లలో ఆంధ్రకు జరిగిందన్నది 'అమరావతి మరణ శాసనాన్ని' చూస్తే అర్థమవుతుంది.**

**నీరుకొండ ప్రసాద్**

[illegible]

> మూర్ఖత్వం, మొండితనం, అహంకారంతో ఆంధ్రప్రదేశ్‌కు సాగు, తాగునీరు, విద్యుత్తువంటి బహుళ ప్రయోజనాలు చేకూర్చే పోలవరాన్ని విధ్వంసంచేసి ఐదు కోట్ల ఆంధ్రుల ఉసురు పోసుకొన్న పైశాచికుడు జగన్మోహన్‌రెడ్డి. ప్రతిపక్ష నాయకుడిగా పోలవరం పూర్తికాకపోతే రాష్ట్ర రైతులు, ప్రజలు ఇబ్బంది పడతారని గుండెలు బాదుకొంటూ ప్రవచనాలు చెప్పిన పెద్దమనిషి, అధికారంలోకి వచ్చాక పోలవరం పాలిట యముడయ్యాడు. కరువును తరిమికొట్టడానికి కాలవ్ కాలంలో తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు మరో ఏడాదిన్నరలో పూర్తి కాబోతోందని ప్రజలు సంతోషపడుతున్నవేళ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి పూర్తికావచ్చిన పోలవరంపై కాలకూట విషం చిమ్మి విధ్వంసానికి పాల్పడి చరిత్రహీనుడిగా మిగిలిపోయాడు.

# దళిత జాతికి పట్టిన చీడపురుగు రెడ్డప్ప

- పార్లమెంట్లో 5 ఏళ్లలో ఏ రోజైనా నోరు తెరిచి మాట్లాడావా?
- ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



# భారీ ర్యాలీతో మాజీమంత్రి అమర్నాథరెడ్డి నామినేషన్



# మరో నెలన్నరలో మంచి రోజులు రాబోతున్నాయి

- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత



మీకు మంచి చేస్తారన్నది గమనించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**వైసీపీలో ఉన్న మీకు ఏం న్యాయం జరిగింది**

# నంద్యాలలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎన్ఎండి ఫరూక్



# గాండ్ల కులస్తుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



# ఎన్నికల ప్రచారంలో పరిటాల కుటుంబ సభ్యులు

ఓ వైపు పరిటాల సునీత.. ఇంకో వైపు శ్రీరామ్ సతీమణి, బంధువులు - సునీతమ్మను గెలిపించాలంటూ విస్తృతంగా ప్రచారం



# ప్రజా ప్రభుత్వం, సత్తెనపల్లి అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం : కన్నా లక్ష్మీ నారాయణ

– కన్నాకు మద్దతుగా భారీగా తరలివచ్చిన జనసేన, బీజేపీ తెలుగు తమ్ముళ్లు

సత్తెనపల్లి (చైతన్యరథం) : [illegible]



# మంచి - చెడుల మధ్య యుద్ధంలో కూటమిదే విజయం

– సుదర్శన నరసింహస్వామి హోమం నిర్వహించిన ప్రత్తిపాటి దంపతులు

చిలకలూరిపేట (చైతన్యరథం): [illegible]



# నందిగామలో టీడీపీ కూటమి జెండా ఎగరడం ఖాయం

– మొండితోక బ్రదర్స్ మోసాలపై పోరాటం చేస్తా

– టీడీపీ నేత తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): [illegible]

# తిరువూరుకి చింతలపూడి నీళ్లు రావాలంటే ..

# కూటమి అధికారంలోకి రావాలి

– మాయ మాటలు నమ్మొద్దు.. ప్రలోభాలకు గురికావద్దు – టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా

తిరువూరు (చైతన్యరథం): [illegible]



# గుంటూరులో టీడీపీ జయకేతనం ఖాయం !

– జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : [illegible]

# బోండా సమక్షంలో 100 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): [illegible]



# అఫిడవిట్‌లో జగన్ బాగోతం



41 పేజీలలో
12 పేజీలు తన 420
కేసుల గురించే

ట్విస్టు ఏంటి అంటే,
మన జాతీయ గీతాన్ని
అవమానించిన కేసు కుడా

జనాలను కొట్టి
దోచుకున్నందుకు,
మొత్తం
26 కేసులు

రూ.499 కోట్ల నుండి
రూ.775 కోట్లకు
పెరిగిన పేదోడు
జగన్ ఆస్తులు

